క్లుప్తంగా

కూలీలు సంఘటితమై పోరాడాలి



సిరికొండ: ప్రస్తుత పరిస్థితుల్లో కూలీలంతా సంఘటితమై పోరాడాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కోరారు. మండలంలోని గడ్కోల్‌లో మంగళవారం ఆయన ఉపాధి కూలీలతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కోటీశ్వరులకు కొమ్ము కాస్తు వారి ప్రయోజనాలకే పాటుపడుతుందని విమర్శించారు. అన్నదాతల వ్యవసాయ రుణాలను మాఫీ చేయడం లేదని వాపోయారు. జిల్లా కమిటీ సభ్యులు రమేష్, సాయారెడ్డి, కిషోర్, రమేష్, దామోదర్, లింబాద్రి, అనీస్, బాల్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే వేతనాల పెంపు



సిరికొండ: పోరాటాల ఫలితంగానే బీడీ కార్మికుల మూల వేతనాల పెంపు జరిగిందని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీడీ కంపెనీల యాజమాన్యాలతో యూనియన్లు జరిపిన చర్చలతో వేతనాల పెంపు ఒప్పందం జరిగిందన్నారు. కార్మికుల అగ్రిమెంట్ గత నెల 25తో ముగిసిందని తెలిపారు. నూతన వేతనాల ఒప్పందం గురించి కంపెనీలకు డిమాండ్ లేఖను ఇవ్వగా యాజమాన్యం కొత్త ఒప్పందం చేసుకుందని తెలిపారు. భీమ్‌గల్ ఏరియా అధ్యక్షురాలు రమ, పుష్పలత, మణెమ్మ, లావణ్య, లత పాల్గొన్నారు.

నిధులను కేటాయించండి




జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కోరారు. నగరంలోని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు. వీడీసీ సభ్యులు నందురెడ్డి, ధనురెడ్డి, ప్రసాద్, విజయ్, ఎల్లుల్ల ప్రసాద్,బోజన్న, సుజిత్, అర్విండ్, మైఖేల్ పాల్గొన్నారు.

బడిబాటను వాయిదా వేయాలి



నిజామాబాద్‌నాగారం: వచ్చే నెల ఒకటి నుంచి ప్రభుత్వం చేపట్టే బడిబాటను వాయిదా వేయాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ పేర్కొన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో గల సంఘ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎండలు 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయన్నారు. కావున జూన్7 నుంచి బడిబాట చేపట్టాలని కోరారు. ప్రధాన కార్యదర్శి వేముల శేఖర్, ప్రకాశ్ తదితరులున్నారు.

ఖరీఫ్ పంట క్యాలెండర్ విడుదల చేయాలి



ఖలీల్‌వాడి: ఖరీఫ్ సీజన్ వానకాలం పంటలకు సంబంధించి జిల్లాలో పంటల ప్రణాళిక ప్రకటించి, రైతు పంట క్యాలెండర్ విడుదల చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని జిల్లా వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి అధికారి జేడీఏ అనితకి సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పచ్చిరొట్ట, జీలుగను ఎస్సీ ఎస్టీ రైతులకు సన్న, చిన్న కారు రైతులకు ఉచితంగాను మిగతా రైతులకు 50 శాతం సబ్సిడీపై అందజేయాలన్నారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలన్నారు. రూ.2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. నాయకులు దేశెట్టి సాయిరెడ్డి, తడకల కృష్ణగౌడ్, హగ్గు ఎర్రన్న, సాయిలు, పరువయ్య, దేవస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, నాగేష్ పాల్గొన్నారు.

చెట్ల కొమ్మల్లో విద్యుత్ తీగలు

- గాలివానలకు కరెంట్ సరఫరాలో తరచూ అంతరాయం
- ప్రధాన రోడ్లపైనే కొమ్మల తొలగింపు
- కాలనీల్లో పర్యవేక్షించని అధికారులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మల్లో విద్యుత్ తీగలు వెళ్లడంతో ఈదురు గాలులు, వానలు కురిసినపుడు కరెంట్ సరఫరాకు తరచూ అంతరాయం కలుగుతోంది. నగరంలో ప్రతినిత్యం విద్యుత్ సిబ్బంది పర్యటిస్తూనే ఉంటారు. అయినా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మలు కనిపిస్తున్నా.. నరిచేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినపుడు నగరవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

నగరంలోని ఆనంద్‌నగర్, గాయత్రినగర్ తదితర ప్రాంతాల్లో చెట్ల కొమ్మలపై విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. విద్యుత్‌శాఖ అధికారులు కేవలం ప్రధాన రహదారుల వెంబడి విద్యుత్ వైర్లపై చెట్ల కొమ్మలు కనిపిస్తే ప్రతి నెల మూడవ శనివారం చెట్ల కొమ్మలు తొలగిస్తున్నారు. ఈక్రమంలో చెట్ల కొమ్మలు నరికివేయడానికి కరెంట్ సరఫరాలో అధికారులు అంతరాయం కలిగిస్తునే ఉంటారు. కానీ కాలనీల్లో విద్యుత్ వైర్లపై ఉన్న చెట్ల కొమ్మలను పట్టించుకోవడం లేదు. దీంతో సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదు. నగరంలో ముగ్గురు ఏడీఈలు, 10మంది సెక్షన్‌లకు సంబంధించిన ఏఈలు ఉన్నారు. ముఖ్యంగా సెక్షన్‌లకు సంబంధించిన ఏఈలు సక్రమంగా పర్యవేక్షణ చేయకపోవడంతోనే విద్యుత్‌వైర్లపై చెట్ల కొమ్మలు ప్రమాదకరంగా అలాగే ఉండిపోతున్నాయి. సెక్షన్‌కు సంబంధించిన అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెడితే సమస్యకు పరిష్కారం లభిస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. సరైనా పర్యవేక్షణ లేకనే సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని నగరవాసులు కోరుతున్నారు.





గాయత్రినగర్‌లోని భీమరాయ గుడి వద్ద చెట్ల కొమ్మలపై ఉన్న విద్యుత్ తీగలు.. ఆనంద్ నగర్‌లో..

నేటి చిత్రం..



పూసలగల్లికి వెళ్లే రోడ్డుపై గుంతలు

తారు రోడ్డు వేయరూ..

నగరంలోని భగత్‌సింగ్ విగ్రహం నుంచి పూసలగల్లి మూలమలుపు వద్ద రోడ్డును ఇటీవల పైపులైన్ మరమ్మతుల కోసం మున్సిపల్ అధికారులు తవ్వారు. పనులు పూర్తయిన తర్వాత గుంతను మట్టితో పూడ్చారు. కానీ తారు వేయకపోవడంతో రోడ్డు గుంతలమయంగా మారింది. అధికారులు స్పందించి గుంతలను పూడ్చి తారు రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఆధ్యాత్మికం..

బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన బీరప్ప ఆలయంలో మంగళవారం కురుమ కులస్తులు ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఆలయంలో ఎల్లమ్మ కథ, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఇంకా రెండు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కురుమ సంఘ సభ్యులు తెలిపారు. సంఘ ప్రతినిధులు శ్రీనివాస్, ప్రదీప్, సంజీవ్, అభిలాష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని తన కుటుంబంగా భావించే నేత మోదీ



కాశీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ నేతలు

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- కాశీలో ప్రధానికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

సుభాష్‌నగర్: దేశాన్ని తన కుటుంబంగా భావించే నాయకుడు మోదీ అని, హిందువుల ఏళ్ల నాటి కల అయోధ్య రామ మందిర నిర్మాణం ఆయనతోనే సాధ్యమైందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాశీ పట్టణంలో బీజేపీ నాయకులు ఈటల రాజేందర్, శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్‌తో కలిసి ధన్‌పాల్ సూర్యనారాయణ మంగళవారం ప్రధాని మోదీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బ్రాహ్మణ సంఘాలతో సమావేశమై, ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ.. మోదీ నాయకత్వంలో దేశం అనేక విప్లవాత్మక విజయాలు సాధించిందని, ఇంకా సాధించాల్సినవి చాలా ఉన్నాయన్నారు. వాటిని సాధించుకోవాలంటే కేవలం నరేంద్ర మోదీ, బీజేపీతోనే సాధ్యమని తెలిపారు. దేశాన్ని విశ్వగురువుగా చూడాలన్నా.. ఆర్థిక వ్యవస్థ 3వ స్థానానికి చేరుకోవాలన్నా.. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ కావాలని పేర్కొన్నారు. కాశీ పట్టణంలో ఉన్న తెలుగు వారంతా మోదీకి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీర్ సావర్కర్ దేశభక్తి యువతకు ఆదర్శం

ఖలీల్‌వాడి: వీర్ సావర్కర్ దేశభక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌గౌడ్ అన్నారు. నగరంలోని జిల్లా కోర్టు ఆవరణలోగల బార్ అసోసియేషన్ హాల్‌లో మంగళవారం స్వాతంత్య్ర సమరయోధుడు వినాయక దామోదర్ వీర్ సావర్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బార్ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జగన్‌మోహన్ మాట్లాడుతూ.. మాతృభూమి కోసం మరణం కూడా జననం లాంటిదని సావర్కర్ పేర్కొంటూ, స్వతంత్ర ఉద్యమంలో తన దేశభక్తిని చాటారన్నారు. న్యాయవాదులు రాజ్‌కుమార్ సుబేదార్, పడిగెల వెంకటేశ్వర్, మానిక్‌రాజ్, జైసింహ, పులి జైపాల్, మహేష్, రవి, చిన్ననాయక్, సంతోష్ నాగ్, సాయిప్రసాద్, శ్రీనివాస్, సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.





వీర్ సావర్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బార్ సభ్యులు.. ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో..

భారతీయులకు ఆరాధ్యుడు సావర్కర్..

సుభాష్‌నగర్/నిజామాబాద్ నాగారం: కులమతాలకతీతంగా భారతీయులందరికీ ఆరాధ్యమైన వ్యక్తి, స్వాతంత్య్రసమరయోధుడు వీర్ సావర్కర్ అని ఆర్‌ఎస్‌ఎస్ నగర కార్యవాహ అర్గుల సత్యం అన్నారు. నగరంలోని గాజుల్‌పేట్‌లోగల వశిష్ట మహర్షి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సావర్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సత్యం మాట్లాడుతూ.. అసమానమైన దేశభక్తి, అచంచలమైన హిందుత్వ నిష్ఠతో తన చివరి శ్వాస దాకా దేశం కోసమే జీవించిన యోధుడు సావర్కర్ అని అన్నారు. కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం సావర్కర్‌ను దేశద్రోహిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని, ఆ ప్రయత్నాలను దేశభక్తులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సుమిత్, భార్గవ్, రంజిత్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనాలి

సిరికొండ: విత్తనాలను లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని ఏఈవోలు రైతులకు సూచించారు. మండలంలోని పెద్దవాల్గొట్, న్యావనంది, హుస్సేన్‌నగర్, ముషీర్‌నగర్, పందిమడుగు గ్రామాల్లో మంగళవారం వ్యవసాయశాఖ అధికారులు విత్తనాల కొనుగోళ్లపై అవగాహన సమావేశం నిర్వహించారు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత పంట కోతలు పూర్తయ్యేంత వరకు విత్తన కొనుగోలు రశీదులను, ఖాళీ సంచులను జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. ఏఈవోలు శ్రీకాంత్, సతీష్, శివాని, కృష్ణారెడ్డి, నిఖిల్, రైతులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

ఖలీల్‌వాడి: నగరంలోని గంజ్ ప్రాంతంలోగల ఫర్టిలైజర్ షాపులను మంగళవారం ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు తనిఖీ చేశారు. మందులకు సంబంధించిన వాటి వివరాలను, బిల్లులను పరిశీలించారు. నకిలీ విత్తనాలు అమ్మితే దుకాణాలను సీజ్ చేస్తామని నిర్వాహకులను హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఫర్టిలైజర్ షాపులలో విత్తనాలు, ఎరువులు, మందులు తీసుకుంటే రైతులు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు ఉంటే పోలీసులను గాని, వ్యవసాయ అధికారులను గాని సంప్రదించాలన్నారు.



పెద్దవాల్గొట్‌లో మాట్లాడుతున్న ఏఈవో శ్రీకాంత్



షాపులను తనిఖీ చేస్తున్న ఎస్‌హెచ్‌వో

ఉపాధి కూలీలకు 250 రోజులు పని కల్పించాలి

మోపాల్: ఉపాధిహామీ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్‌కార్డులు ఇచ్చి, 250 రోజులు పని కల్పించాలని, కనీస కూలీ రూ.328 చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సాయాగౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని కంజర్, ఒడ్డెర కాలనీ, నర్సింగ్‌పల్లిలో మంగళవారం ఆయన ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా సాయాగౌడ్ మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు కొలతలు లేకుండా పని ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. నాయకులు దండు గంగమల్లు, చిరంజీవి, గంగారెడ్డి, సాయిలు, సాయిబాబా, ఎల్లవ్వ, గంగామణి, లలిత పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

ఘనంగా ఎన్టీఆర్ జయంతి



ధర్మారం(బి)లో నివాళులు అర్పిస్తున్న నాయకులు

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో మంగళవారం టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌తోనే తెలుగు ప్రజల సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు, సినీ, రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసిన ఎన్‌టీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళదామని తెలిపారు. నాయకులు రావుల బ్రహ్మానందం, నాయుడు అంజనేయులు, రామకృష్ణ, సోమనాథ్, నాగార్జున, నాని, సుబ్బారావు, వాసు, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, యాదయ్య, రాధ, మాజీ సర్పంచ్ ఈదర కస్తూరి పిచ్చయ్య పాల్గొన్నారు.



నిజామాబాద్ నగరంలో..

ఖలీల్‌వాడి: సుభాష్‌నగర్‌లోని టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అర్బన్ ఇన్‌చార్జి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌కి భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరారు. నాయకులు అంబిక సత్యనారాయణ, రేంజర్ల సురేష్, కల్లడ గంగాధర్, శంకర్ ముదిరాజ్, మల్లరెడ్డి, లవంగ రాజు, గంగోని రాజేశ్వర్, రవికుమార్‌పాటిల్, బాలాజీగౌడ్, చెరుకు గంగాధర్, కటికే గణేష్, రమేష్, లక్ష్మీ యాదవ్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి



డిచ్‌పల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డిచ్‌పల్లి మండల ప్రత్యేకాధికారి యోహాన్ సూచించారు. ధర్మారం(బి) గ్రామంలోని హరిజనవాడ పాఠశాల, చెరువుకట్ట పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బర్ధిపూర్‌లోని ప్రాథమిక పాఠశాల, అమృతాపూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల, నడిపల్లి గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ మీడియం)ల్లో కొనసాగుతున్న పనులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, హెచ్‌ఎం సంధ్యానాయక్, సీఆర్‌పీ అంబదాస్‌రావు, వీవోలు, తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,400	వెండి (కిలో)	94,000
22 క్యారెట్స్	67,710	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	50	80
జీరకాయ	50	75	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	25	40
బీర్నీసుకాయ	120	150	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	15	30	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	40	70
పుదీనా	60	80	చిక్కుడుకాయ	80	100
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు)- 10.45, 1.45,7.40,10.40
	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్-(ఇంగ్లీష్)-4.45
స్క్రీన్-3	రాజు యాదవ్(తెలుగు)- 1.45, 4.40, 10.30, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు)- 1.15, ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (ఇంగ్లీష్) - 4.30, 7.45, 11.00
స్క్రీన్-2	శ్రీకాంత్ (హిందీ) - 1.15, రాజు యాదవ్(తెలుగు) - 4.15, ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు) - 6.55
స్క్రీన్-3	డర్టీ ఫ్లవర్ (తెలుగు) - 1.25, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 4.05, శ్రీకాంత్ (హిందీ) - 7.00, సీడీ (క్రిమినల్ ఆర్ డెవిల్ (తెలుగు) - 10.00
స్క్రీన్ -4	బిగ్ బ్రదర్ (తెలుగు) - 11.25, సిల్క్ సారీ (తెలుగు) - 2.00, రాజు యాదవ్ (తెలుగు) - 7.50, 10.30
దేవి	రాజు యాదవ్
నటరాజ్	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు)
విజయ్	లవ్‌మీ(తెలుగు)

నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ప్రారంభం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని డీ1 సెక్షన్ పరిధిలో మంగళవారం నూతన ట్రాన్స్‌ఫార్మర్లను విద్యుత్‌శాఖ అధికారులు ఏర్పాటు చేసి, ప్రారంభించారు. దారుగల్లి ప్రాంతంలో 315 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్, హైమద్‌బజార్, లైన్‌గల్లీలో రెండు 160 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించి ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో లో-ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అధికారులు చంద్రశేఖర్, ఆర్.చంద్రశేఖర్, తోట రాజశేఖర్, నగేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆర్థికసాయం అందజేత



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన కస్తూరి సుమన్ ఇటీవల ఈదురు గాలుల బీభత్సానికి రేకులషెడ్డు పైన పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం బాధితుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, మంగళవారం బాధిత కుటుంబానికి అతడి మిత్రులు రూ.51,500 ఆర్థికసాయం అందజేశారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలిచిన తోటి స్నేహితులను గ్రామస్తులు అభినందించారు.

ఘనంగా సురవరం ప్రతాపరెడ్డి జయంతి

ఖలీల్‌వాడి: నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం సురవరం ప్రతాప రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రతాపరెడ్డి ప్రజలను చైతన్యపరచడం కోసం తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషి చేశారు. నాయకులు ఓమయ్య, రంజిత్, రాధా కుమార్, ప్రకాష్, ఆనంద్ పాల్గొన్నారు.



వానరానికి అంత్యక్రియలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని గాయత్రినగర్‌లో ఒక వానరం సోమవారం రాత్రి కరెంట్ షాక్‌తో తీవ్ర గాయపడగా, మంగళవారం మృతి చెందింది. దీంతో స్వయం సేవక్ రామకృష్ణ, నవీన్, విశ్వ హిందూ పరిషత్ జిల్లా సహా కార్యదర్శి ధాత్రిక రమేష్ సారంగాపూర్‌లోని శ్రీ గోశాలకు తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. దేశాయి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.